RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 33 | పేజీలు : 4 | మంగళవారం 4 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-

## బ్రెజిల్ ఆక్వాకు కొత్త ముప్పు

కొత్త రకాల బ్యాక్టీరియాలను గుర్తించిన శాస్త్రవేత్తలు

బ్రెజిల్‌లో తొలిసారిగా ప్రమాదకరమైన చేపల బ్యాక్టీరియా గుర్తింపు

ఆసియా, అమెరికాలో మాత్రమే కనిపించే ఫ్లేవోబ్యాక్టీరియమ్ జాతులు

కాలమ్నారిస్ వ్యాధితో చేపలు రోజుల వ్యవధిలోనే మృత్యువాత





## అయోధ్య నిధుల కేసులో సాధువుల ప్రమేయం లేదు

- అయోధ్య నిధుల దుర్వినియోగం కేసులో సాధువుల ప్రమేయం లేదని వెల్లడి
- సిట్ ప్రాథమిక నివేదికలో ఈ విషయం స్పష్టమైందన్న ముఖ్యమంత్రి
- యూపీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే విపక్షాల కుట్ర అని ఆరోపణ

## విభజన నష్టం కంటే
# విధ్వంసమే ఎక్కువ

విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ట్రిపుల్ ఇంజన్ గ్రోత్ వ్యూహంతో సమగ్రాభివృద్ధి



- వాళ్లది విధ్వంసం, మాది పునర్నిర్మాణం..
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్న సీఎం
- రెండేళ్లలో రూ.1.49 లక్షల కోట్ల సంక్షేమం, రూ.30,607 ఉద్యోగాలు అందించామని వెల్లడి
- అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతామని స్పష్టం చేసిన చంద్రబాబు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనను "విధ్వంసం"గా అభివర్ణిస్తూ, తమ ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్నది "పునర్నిర్మాణం" అని స్పష్టం చేశారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, సంస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో చేపట్టిన దిద్దుబాటు చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను ఆయన సమగ్రంగా వివరించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇది ఒక నిశ్శబ్ద విప్లవం అని చంద్రబాబు అభివర్ణించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయని, స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి కూడా లేదని అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభమైందని, అమరావతిని ఆపేసి, పోలవరాన్ని నిర్వీర్యం చేసి, పారిశ్రామికవేత్తలను తరిమికొట్టి "బ్రాండ్ ఆంధ్రప్రదేశ్"ను పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు అనునిత్యం శ్రమిస్తున్నామని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన బాధాకరమైనప్పటికీ, 2019-24 మధ్య జరిగిన విధ్వంసం అంతకంటే భయంకరమైన మానసిక వేదనను మిగిల్చిందని చంద్రబాబు అన్నారు. విభజన సమయంలో 58% జనాభాకు 46% వనరులే వచ్చాయని, అయినా ఐదేళ్లలో కష్టపడి ఆర్థిక వ్యవస్థను ఒక దారికి తెచ్చామని గుర్తుచేశారు. కానీ, గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నాశనం చేసిందని, అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అగమ్యగోచర స్థితిలోకి నెట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం విపరీతంగా పెరిగిపోయిందని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు.

### 'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల
## తాగునీటి సమస్యకు
# శాశ్వత పరిష్కారం

- జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు
- తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం
- నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్



**అమరావతి**

జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

## జూన్ 2న హరీశ్‌రావు తిరుచ్చి ఎందుకు వెళ్లారు?



- హరీశ్‌రావు దీనిపై స్పష్టత ఇవ్వాలి
- ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు
- ఎంతో మంది త్యాగాలు చేస్తే తెలంగాణ వచ్చింది.
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్**

క్షుద్రపూజలు చేయడం బీఆర్ఎస్‌కు అలవాటేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఇటీవల మాజీ మంత్రి హరీశ్‌రావు తిరుచ్చి, శివమొగ్గలోని ఆలయాలకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. "ఈ ఏడాది జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గలోని ఆలయాలకు హరీశ్‌రావు వెళ్లారు. దీనికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. ఆయా తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో చెప్పాలి. హరీశ్‌రావు దీనిపై స్పష్టత ఇవ్వాలి. ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు. ఎంతో మంది త్యాగాలు చేస్తే తెలంగాణ వచ్చింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదు.. అందుకే ఆ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. ఇప్పటికైనా క్షమించాలని ప్రజలను ఆ పార్టీ కోరాలి" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.



## పోటెత్తుతున్న వరద..

- వేగంగా నిండుతున్న శ్రీశైలం డ్యామ్
- ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద
- శ్రీశైలం జలాశయంలో ఈ సాయంత్రానికి 100 టీఎంసీలకు చేరనున్న నీటి నిల్వలు
- నాగార్జునసాగర్ ఇన్‌ఫ్లో 900 క్యూసెక్కులు

**హైదరాబాద్**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఐదు రోజుల క్రితం ప్రవాహం ప్రారంభమైన సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో 92.048 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఈ సాయంత్రానికి ఈ నిల్వలు 100 టీఎంసీల మార్కును దాటుతాయని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఇదెక్కడి న్యాయం?

- ఓట్లు గ్రామాలవి.. అభివృద్ధి నగరాలదా?
- గ్రామాలు ప్రభుత్వాలను గెలిపిస్తున్నా.. అభివృద్ధి మాత్రం నగరాలకే పరిమితమవుతోందా?
- పెట్టుబడులు, పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, ఉద్యోగాలు ప్రధానంగా నగరాల్లోనే కేంద్రీకృతమవుతుండగా, గ్రామాలు సంక్షేమ పథకాలపైనే ఆధారపడుతున్నాయనే చర్చ సాగుతోంది
- గ్రామీణాభివృద్ధి, స్థానిక ఉపాధి, పెట్టుబడుల సమాన పంపిణీపైనే ఇప్పుడు అసలు ప్రశ్నలు నిలుస్తున్నాయి.



ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని గెలిపించేది గ్రామం. ఆర్థిక వ్యవస్థను నడిపేది నగరం. కానీ నిజమైన అభివృద్ధి అంటే ఈ రెండింటి మధ్య దూరాన్ని తగ్గించడమే. ప్రతి ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల అడుగులు ముందుగా పడేది గ్రామాల్లోనే. రైతు ఇంటి ముంగిట కూర్చుంటారు. బీడు భూముల్లో నడుస్తారు. చెరువుల గట్టుపై సభలు పెడతారు. "రైతే రాజు... గ్రామమే రాష్ట్రానికి వెన్నెముక" అని హామీలు ఇస్తారు. గ్రామీణ ఓటరే ప్రభుత్వాలను నిర్ణయిస్తాడని ప్రతి నాయకుడు చెబుతాడు. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత అభివృద్ధి దారి ఎటు తిరుగుతోంది? కోట్ల రూపాయల పెట్టుబడులు, ఐటీ కంపెనీలు, మెట్రో రైళ్లు, ఫ్లైఓవర్లు, విమానాశ్రయాలు, కార్పొరేట్ ఆస్పత్రులు, భారీ విద్యాసంస్థలు... ఇవన్నీ ఎక్కువగా నగరాలకే పరిమితమవుతున్నాయా? గ్రామాలు మాత్రం సంక్షేమ పథకాలకే పరిమితమవుతున్నాయా? ఇదే ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చకు వస్తున్న కీలక ప్రశ్న. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటిలోనూ గ్రామీణ జనాభానే అధికం. తెలంగాణలో సుమారు 61 శాతం మంది గ్రామాల్లో నివసిస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో ఆ సంఖ్య దాదాపు 70 శాతానికి చేరుకుంటుంది. అంటే ప్రతి ఎన్నికలో ప్రభుత్వాన్ని నిర్ణయించే ఓట్లలో అధిక భాగం గ్రామాల నుంచే వస్తుంది. ఒక ఎమ్మెల్యే గెలవాలన్నా, ఒక ఎంపీ గెలవాలన్నా, చివరకు ప్రభుత్వం ఏర్పడాలన్నా గ్రామీణ ఓటరే కీలకం. అయితే ఆర్థిక కార్యకలాపాలను పరిశీలిస్తే మరో చిత్రం కనిపిస్తుంది. తెలంగాణలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ప్రధాన వాటా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోంది. ఐటీ ఎగుమతులు, స్టార్టప్‌లు, అంతర్జాతీయ పెట్టుబడులు, మెట్రో రైలు, ఫ్లైఓవర్లు, స్కైవేలు, కార్పొరేట్ ఆస్పత్రులు, బహుళజాతి సంస్థలు అన్నీ ప్రధానంగా హైదరాబాద్ చుట్టూనే కేంద్రీకృతమయ్యాయి. మరోవైపు ఆదిలాబాద్, కొమురంభీం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి వంటి జిల్లాలు ఇప్పటికీ మౌలిక సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నాయని పలువురు అభివృద్ధి పరిశీలకులు చెబుతున్నారు.

మంగళవారం 4 ఆగస్టు 2026

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# అఘోర బాబాను కలిసిన... రాయల మురళి.

అనంతపురం ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం.



కర్ణాటక రాష్ట్రం నుండి నూతనంగా మంత్రివర్గంలో చోటు సంపాదించుకుని నిన్న ప్రమాణ స్వీకారం చేసిన దావనగిరి శాసనసభ్యులు ఎస్ఎస్ మల్లికార్జున్ రాష్ట్ర మంత్రివర్యులు పార్లమెంట్ సభ్యురాలు తోపాటు మైసూర్ చాముండేశ్వరి అమ్మవారు ని శ్రీ శ్రీ భార్గవ్ రామ్ అఘోర కేదార్నాథ్ స్వామీజీ తో కలిసి దర్శనం చేసుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ శ్రీ శ్రీ అఘోర రామానంద సేవా ఆశ్రమ ట్రస్ట్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల్ మురళి ట్రస్ట్ నేషనల్ కోశాధికారి శివ కుమార్ ట్రస్టు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి ఫస్ట్ నేషనల్ ప్రధాన కార్యదర్శి బసవరాజ్ సెక్రటరీ ప్రతాప్ డైరెక్టర్ తేజు రవి నాయక్ కరియప్ప తదితరులతో కలిసి ఆషాడ మాసం మంగళవారం మైసూర్ లోని ప్రసిద్ధిగాంచిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారిని ఉదయం ప్రోటోకాల్ లో దర్శించుకున్న ట్రస్ట్ డైరెక్టర్లు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# సంక్షోభంలో విద్యా వ్యవస్థ..!!

**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి:**

**మాజీ ఎంపీ తలారి రంగయ్య.**

**కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి టౌన్ హాల్ సమావేశం.**

**విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్.**

**ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి విడుదలకు పిలుపు**

కళ్యాణదుర్గం, ఆగస్టు 4:సీమవార్త సాయంకాలం



రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ స్థాయి ఏపీ జెన్ వార్ టౌన్ హాల్ సమావేశం మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి మాజీ ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ప్రభుత్వ విద్యా, ఉపాధి విధానాలపై విమర్శలు గుప్పించారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ, వాటిపై నిష్పాక్షికంగా సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ఆశలు, భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడు తోందని విమర్శిస్తూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హ నిరుద్యోగికి నెలకు ?3,000 నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ మొండివైఖరిని కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సంక్షేమ విద్యా విధానాలపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ టౌన్ హాల్ సమావేశం ద్వారా వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలో నిరుద్యోగం, విద్యా సమస్యలను రాజకీయ చర్చలో ముందుకు తీసుకురావాలని ప్రయత్నించింది. ముఖ్యంగా డీఎస్సీ పరీక్షల నిర్వహణ, ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి వంటి అంశాలు యువతను నేరుగా ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో వాటిని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే రాజకీయ అజెండాగా మలచింది. అయితే డీఎస్సీలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, సీబీఐ విచారణ డిమాండ్ వంటి అంశాలు రాజకీయ ఆరోపణలుగానే ఉన్నాయి. వీటిపై అధికారిక విచారణ లేదా సంబంధిత సంస్థల నిర్ధారణ వెలువడాల్సి ఉంది. అదే సమయంలో ప్రభుత్వం తన సంక్షేమ, విద్యా విధానాల అమలుపై స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అప్పుల ఊబి నుంచి...స్వర్ణాంధ్ర వైపు నవ్యాంధ్ర

**రాజధానిగా అమరావతి, రాష్ట్రమంతా భారీ పరిశ్రమలు... ఇదే చంద్రబాబు అభివృద్ధి.**

**వైసీపీ ఓర్వ లేనితనంతో ఉనికి కోసం పాకులాట.**

**పెనుకొండ ఇలాఖా లో మంత్రి సవితమ్మ చొరవతో ఆదర్శమైన అభివృద్ధి.**

**రాష్ట్ర అభివృద్ధిపై దమ్ముంటే వైసీపీ బహిరంగ సవాల్ కు రావాలి.**

**గోరంట్ల లోని రెడ్డి వారి వీధిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాలు.**

**ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహారావు.**

**పాల్గొన్న...సగర కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ వెంకటరమణ.**

గోరంట్ల ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం.








గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అప్పులు ఊబిలో కూలిపోయిందని వాటి నుంచి రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి వైపు మళ్ళించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని పెనుగొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ నరసింహారావు అభిప్రాయపడ్డారు. గోరంట్ల పట్టణం లోని రెడ్డివారి వీధిలో మంగళవారం మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు సగర కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ వెంకటరమణ సైతం ఇందులో పాలుపంచుకున్నారు. కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, మేకల జయరాం, నాగే నాయక్, సింగిల్ విండో అధ్యక్షులు రమణ, డైరెక్టర్లు మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, నబి రసూల్, పూల గంగాధర్, రఘునాథ్ రెడ్డి, వాటర్ ప్లాంట్ ఖలీమ్, మాజీ ఎంపీపీ భాస్కర్ రెడ్డి తదితర నేతృతంలో పట్టణంలోని రెడ్డివారి వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో అబ్జర్వర్ నరసింహారావు ఇంటింటా కరపత్రాలు పంచుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రంగా మనం ఉన్న సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన అనంతరం కేంద్ర ప్రభుత్వ చొరవతో భారతదేశంలోని ఆదర్శంగా అమరావతి రాజధాని నిర్మించాలన్న లక్ష్యంతో వేగవంతంగా చంద్రబాబు పనులు ప్రారంభించారని, తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి వాటి నిర్మాణ పనులు సైతం ప్రారంభించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఉనికి కోల్పోతున్నాం అని భావించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని దమ్ముంటే బహిరంగ సభకు రావాలని అబ్జర్వర్ నరసింహారావు ఘాటుగా హెచ్చరించారు.

**రఘునాథ్ రెడ్డి ఇంట్లో తేనేటి విందు ...**

తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన తేనేటి విందుకు అబ్జర్వర్ నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కేడర్ తో ఆయన పలు విషయాలు చర్చిస్తూ రాబోవు స్థానిక ఎన్నికల్లో 100 శాతం ఫలితాలు సాధించే విధంగా క్యాడర్ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ అగిశం నాగరాజు, మల్లాపల్లి నరేష్ యాదవ్, వృషభ దేవుడు, నరేష్, కురుబ మల్లికార్జున,సుబహన్, రోహిత్, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్, గంగిరెడ్డి, శ్రీశైలం శ్రీనివాసులు, మునిస్వామి, మందలపల్లి గంగాధర వెంకటాచలం, కమ్మవారి పల్లి వెంకటేష్, ప్రతాప్ చౌదరి, డీలర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వరుణ దేవా.... నేలకు వంగేదేప్పుడు..!!



.....వరుణు ని ఉగ్రరూపం తో మాడిపోతున్న కంది, మట్టి పాలవుతున్న లక్ష లాది పెట్టు బడులు

....ముక్కుపుడక తో చేరి వడ్డీ వ్యాపారస్థుల చేతికి చేరిన బంగారు నగలు.

....స్వామీ వరుణ దేవుడా శాంతించండి అని మండల వ్యాప్తంగా బొడ్రాయికి, వాసుదేవునికి, రామదండు లకు ప్రత్యేక పూజలు.

రొద్దం ఆగస్టు 04(సాయంకాలం సీమవార్త)

మండల వ్యాప్తంగా వేల్ల ఎకరాల్లో లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి రైతులు కంది సాగు చేశారు.కానీ వరుణ దేవుడు ఉగ్ర రూపము దాల్చడముతో రైతన్నకు దిక్కుతోచక పోయింది . ఆయన ఉగ్ర రూపానికి పచ్చని కంది మండిపోతు పండటాకు గా మారిపోతున్నాది. ఎన్నో ఆశలతో రాత్రి పగలు కష్టపడినా వరుణ దేవుని సాపానికి పచ్చని కంది పండుటాకుల్లా రాలి పోతున్నాయని రైతు దిగాలు పడుతున్నాడు.మండల వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో కంది సాగు చేయడానికి లక్షలాది రూపాయలు పెట్టు బడుల కోసం కూతురు ముక్కు పుడక తో సహా మొత్తం బంగారు నగలు అన్ని వడ్డీ వ్యారస్థులు దగ్గర కుదువ పెట్టి నట్లు ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కంది వేసి దాధాపు 50రోజులు అయింది అని అప్పటి నుండి కుడా వర్షం లేక కంది మొక్కలు పూర్తిగా ఎండుతున్నాయి అని రైతన్నలు అంటున్నారు. అయితే ఇక ఇరవై రోజుల్లో వర్షం రాకపోతే కంది పంటను మరిచిపోవాల్సిందే అని మండల రైతులు అంటున్నారు. సాగు నీరు ఆసరా ఉన్న వారు ఒక పది శాతం మంది ఉండగా వారు మట్టితోనే కాలువలు చేసి నీటిని కంది మొక్కలు కు అందిస్తున్నారు. ఈ వర్షాబావముతో ను మరియు పెన్నానది ఇసుక లేకపోవడము తో మండల వ్యాప్తంగా వందలాది బోర్లు అడగంటి పోయాయని సమయానికి ఆ బోర్లులో సాగు నీరు లేకపోవడముతో తరి బూముల్లో పత్తి, మొక్క జొన్న కుడా పంట దిగు బడి రాక ప్రతి రైతు అప్పులు ఊబిలో ఇరుక్కు పోతున్నామని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు పిల్లలు చదువులు, మరికొందరు రైతులు పిల్లల పెళ్లిళ్లు, ఇంకొందరు అప్పులు కు వడ్డీలు అయినా చెల్లించాలని దృష్టిలో పెట్టుకొని అప్పులు చేసి ఈ కంది, పత్తి పంటలు సాగు చేసామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి అయినా సంబంధిత అధికారులు స్పందించి వర్షాబావముతో ఎండిపోతున్న పంటలు పత్తి, మొక్కజొన్న, కంది పంటలనుపరిశీలించి నివేదికలను ఉన్నంతధికారులకు పంపించి నష్టపోతున్న రైత్తన్నలను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకొనేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు, రైతు సంఘాలు కోరుతున్నారు.





సీమ వార్త సాయంకాలం

మంగళవారం
4 ఆగస్టు 2026

# సేవకు....మతం కాదు, మానవత్వం ముఖ్యం.

## మారెమ్మ ఆలయ ప్రాంగణంలో....ఉచిత కంటి అద్దాల పంపిణీ

**గోరంట్ల, ఆగస్టు 4: సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి మారెమ్మ దేవి ఆలయంలో భజన, ప్రత్యేక అభిషేకం, గోపూజ, అన్నదాన కార్యక్రమాలతో పాటు దాతల సహకారంతో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఆరుగురు వృద్ధులకు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు.

ఈ కంటి అద్దాలను బుదిలి గ్రామానికి చెందిన ముబారక్, రూబీయా దంపతులు దాతలుగా అందజేశారు. కుల, మతాలకు అతీతంగా అవసరమైన వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేయడం కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, మతం, కులం అనే భేదాలు లేకుండా అవసరమైన వారికి సేవ చేయడమే



నిజమైన మానవత్వమని పేర్కొన్నారు.

వృద్ధాప్యంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు. సమాజంలో అవసరమైన వారికి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, సేవాభావంతో మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉచిత కంటి పరీక్షలను టెక్నీషియన్లు షానవాజ్, మోహన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, పుటక శంకర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, వృద్ధులు, భక్తులు, సేవా సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు డాక్టర్ బి. దేవిరాజు స్వామి, దాతలు ముబారక్, రూబీయా దంపతులు, టెక్నీషియన్లు షానవాజ్, మోహన్ మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.

# వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో షరతుల లేకుండా రైతుల రుణాల మాఫీ చేయాలి

--హంద్రీనీవా పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలి

కళ్యాణదుర్గం 114 చెరువులకు సాగునీరు అందించే పనులను పూర్తి చేయాలి





**కళ్యాణదుర్గం, ఆగస్టు 4 సీమవార్త: సాయంత్రం.** రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా పూర్తిస్థాయి రుణమాఫీ ప్రకటించాలని, పంట నష్టాలకు తక్షణ పరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ డి. జగదీష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. "మార్పు రావాలి -- మార్పు అనివార్యం" నినాదంతో కళ్యాణదుర్గం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ చేపట్టిన రెండు రోజుల బైక్ జాతాను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ వర్షాభావం, అనిశ్చిత వాతావరణంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వాలు కార్పొరేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని విమర్శించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, సాగునీటి సమస్యల పరిష్కారంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విఫలమయ్యాయని ఆరోపించారు. అనంతపురం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేసి హంద్రీ--నీవా, మెగా కమ్యూనిటీ డ్రిప్ వంటి పథకాలకు నిధులు కేటాయించాలని, పంట బీమా సొమ్ము వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకురావడంతో పాటు అనంత సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సుమారు 60 గ్రామాల మీదుగా రెండు రోజుల పాటు బైక్ జాతా కొనసాగుతుందని తెలిపారు. భూసేకరణ పరిహార బకాయిలను రైతులకు వెంటనే చెల్లించాలని, తిమ్మసముద్రం ఏపీఐఐసీ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని, నియోజకవర్గ రహదారులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, సిపిఐ, సిపిఎం నాయకులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా.

**కాలేకుంటపల్లిలో తల్లిపాల వారోత్సవాలు.**

**సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు.**

**గోరంట్ల ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం బుదిలీ సెక్టార్ కాలేకుంట పల్లి అంగన్వాడీ కేంద్రం నందు ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాలు సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ .తల్లి పాలు బిడ్డకు ప్రకృతి ప్రసాదించిన వరం అని, తల్లి పాలే బిడ్డకు మొదటి టీకా అని, పుట్టిన గంట లోపే బిడ్డకు తల్లి పాలను తాపాలని ,6 నెలలు కేవలం తల్లి పాల ను మాత్రమే బిడ్డకు తాపాలని ఆరు నెలల తరువాత అనుబంధ పోషక ఆహారం తో పాటు కనీసం 2 సంవత్సరాల పాటు పాలను తాపాలని తెలియచేయటం జరిగింది.తల్లి పాలు బిడ్డకు శారీరక మానసిక అభివృద్ధి కి ఎంత గానో దోహద పడుతాయని,, బిడ్డను అనేక వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పిస్తాయని తెలియజేయుట జరిగింది..బిడ్డకు పాలను తాపటం వలన రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం తక్కువగా వుంటుంది..తల్లికి కూడా తగినంత విశ్రాంతి, మంచి పౌష్టికాహారశీ తీసుకునే విధంగా కుటుంబ సభ్యులు సహకారం



అందించాలని తెలియచేయటం జరిగింది..ఈ కార్యక్రమంలో గర్భవతులు ,బాలింత లు, పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్త ఆశ, సహాయకురాలు మంగమ్మ పాల్గొన్నారు.

# బిక్షాటన చేస్తే ఊరు విడిపిస్తాం..!!





జేసీ ప్రభాకర్ రెడ్డి కఠిన హెచ్చరికలు

....600 మంది యాచకులకు వైద్యం, భోజనం, క్షవరంలి

.....యాచకుల సంక్షేమం కోసం 10 లక్షలు కేటాయింపులి

....యాచకుల పిల్లలను దత్తత తీసుకునేందుకు సిద్ధం – జేసీ

**తాడిపత్రి, ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం:** తాడిపత్రి పట్టణంలో బిక్షాటనకు స్వస్తి పలికేందుకు మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 600 మంది యాచకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

"ఇకపై తాడిపత్రిలో ఎవరైనా బిక్షాటన చేస్తే వారిని పట్టణం నుండి తరలిస్తాం" అని జేసీ స్పష్టం చేశారు. చిన్న పిల్లలతో బిక్షం చేయించడం తప్పు అని, అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి బాల కార్మిక చట్టం కింద కేసులు పెడతామని హెచ్చరించారు. పిల్లలను పోషించడం భారంగా ఉంటే తమకు తెలియజేయాలని, అటువంటి వారిని దత్తత తీసుకొని చదివిస్తామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బిక్షాటన మానేసి ఏదైనా పని చేయాలనుకునే వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, నైపుణ్య శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. సమావేశానికి వచ్చిన యాచకులు మరియు పిల్లలకు ఉదయం టిఫిన్ ఏర్పాటు చేసి, వైద్య బృందాలతో వైద్య పరీక్షలు చేయించారు. మురికిగా ఉన్న పిల్లలకు స్వయంగా జేసీ పర్యవేక్షణలో క్షవరం చేయించి వారిని శుభ్రంగా తయారు చేశారు.

గురుపౌర్ణమి రోజున సాయిబాబా గుడి వద్ద చిన్న పిల్లలు బిక్షాటన చేయడం చూసి తన భార్య ఉమాదేవి బాధపడ్డారని, అందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. యాచకుల సంక్షేమం కోసం 10 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ "రోడ్లపై బిక్షం వేయడం ఆపండి. బదులుగా అనాథ ఆశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు సహాయం చేయండి. అప్పుడే నిజమైన సేవ అవుతుంది" అని అన్నారు.

గతంలో రెండుసార్లు యాచకులకు ఇళ్ల పట్టాలు ఇప్పించామని, తాడిపత్రి ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు.





## అనుమతులు లేకుండా బోర్లు వేయరాదు

## ---- తహసిల్దార్ సౌజన్య లక్ష్మి



**లేపాక్షి ఆగస్టు 04 సీమ వార్త సాయంత్రం.** ఎల్ నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఏర్పడే అవకాశం ఉందని, ఇకపై మండలంలో రైతులు రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా బోర్లు వేయరాదని తాసిల్దార్ సౌజన్య లక్ష్మి సూచించారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు బోరుబండ్ల, గ్రామ రెవెన్యూ అధికారులతో తహసిల్దార్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎల్ ని నో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితిలో నెలకొంటున్నాయని ప్రస్తుత పరిస్థితుల్లో రైతులెవ్వరు నూతనంగా బోర్లు వేయరాదని, బోర్ వేసే రైతులు తప్పనిసరిగా రెవెన్యూ అధికారులు అనుమతులు పొందాలని లేనిపక్షంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు. మండల రైతులకు ఎల్ ని నో ప్రభావం వల్ల కలిగే ఇబ్బం దులను రెవెన్యూ అధికారులు వివరించాలని సూచించారు.

## ఫస్ట్ బర్త్ డే నాడే....రాధా "రత్నం" లాంటి సేవ.

కూతురు జన్మదిన కానుకగా కార్మికులకు కొత్త బట్టలు.

గోరంట్ల మేజర్ పంచాయతీలోని 110 మంది కార్మికులు సిబ్బందికి వస్త్ర దానం.

మానవత్వం చాటుకున్న అన్నం మణికంఠ, రాజేశ్వరి దంపతులు.



**గోరంట్ల ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం.** బిడ్డల పుట్టినరోజు ఎంతో అట్టహాసంగా ఆర్భాటంగా వేడుకలు చేసి సమాజంలో మాకంటూ ఒక స్టేటస్ ఉందని గొప్పలు చెప్పుకోవడానికి విలువైన డబ్బును వెచ్చించే ఈ సమయంలో అందుకు భిన్నంగా నా కూతురు జన్మదినం పదిమందికి కావాలి సాయం అనే విధంగా గోరంట పట్టణానికి చెందిన వ్యాపారి అన్నం మణి కంఠ, రాజేశ్వరి దంపతులు చేసిన సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలిచాయి. తన కుమార్తె అన్నం రాధారత్నం మొదటి పుట్టినరోజులు పురస్కరించుకొని గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించే 110 మంది పారిశుధ్య కార్మికులు మరియు సిబ్బందికి విజయనగర్ కాలనీలోని తన నివాసం వద్ద ఉచితంగా వస్త్ర దానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాలకు పంచాయతీ ఈవో గురుస్వామి హాజరయ్యారు. సందర్భంగా పంచాయతీ కార్మికులు చిన్నారి అన్నం రాధారత్నంకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో ఇంటింటా తెలుగుదేశం

**సంక్షేమ పథకాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్న అబ్జర్వర్**





**సోమందేపల్లి ఆగష్టు 4 సీమ వార్త సాయంత్రం.** మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లిలో పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నరసింహారావు మంగళవారం ఇంటింటా తెలుగు దేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం పనితీరు ఎలా ఉందని సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కన్వీనర్ వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు, బ్రాహ్మణపల్లి యువ నాయకులు ఇర్ఫాన్ ఖాన్ సమక్షంలో డోర్ టూ డోర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను మాట్లాడి, ఫ్రెఎ పనితీరు ఎలా ఉందని సీఎం చంద్రబాబు ఎలా పనిచేస్తున్నారని మంత్రి సవితమ్మ మీకు అందుబాటులో ఉందా అని అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం పట్ల మేము సుముఖంగా ఉన్నామని పలు కుటుంబాల సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ సిద్దలింగప్ప, మాజీ జడ్పీటీసీ చల్లాపల్లి రామకృష్ణ, చాకార్లపల్లి శ్రీరాములు, పట్టణా అధ్యక్షులు వడ్డే సూరి, మద్దిలేటి, అనసూయ, సుజాత, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్. మరువపల్లి త్రాగునీటి

## సమస్య శాశ్వత పరిష్కారం

మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపిన మరువపల్లి గ్రామస్థులు...





**రొద్దం ఆగష్టు 04(సాయంకాలం సీమవార్త)** మండలములోని ఆర్. మరువుపల్లి గ్రామములో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు ఆ గ్రామస్థులు తెలిపారు ఈ నే పథ్యములో స్థానిక నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, మరియు జవులిశాఖా మంత్రి సంజీవరెడ్డి గారి సవిత మ్మ దృష్టికి తీసుకెళ్లి తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి సవిత వెంటనే త్రాగు నీటికోసం బోరు వేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా మంగళవారం బోరు వేయగా రెండున్నర ఇంచీలు త్రాగు నీరు పడినట్లు ఆర్. మరువపల్లి గ్రామస్థులు మంత్రి సవితకు ఫోన్ ధ్వారా సమాచారం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జయరాములు, కొత్త కోట నారాయణప్ప, రాజారెడ్డి, అడ్వకే ట్. అశ్వర్థ నారాయణ, మారుతి రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, గౌరమ్మ గారి నారాయణప్ప, బూచర్ల సోము, మని, శ్రీధర్, సుబ్బరాయుడు,బోయ శీనప్ప, సన్నప్పి, క్రిష్టప్ప, ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
మంగళవారం
4 ఆగస్టు 2026

# దళిత బహుజన నాయకుల ధర్నా

## దళిత నాయకుల భారీ ర్యాలీ తహసిల్దార్ కు వినతి పత్రం





**సోమందేపల్లి ఆగష్టు 4 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో మంగళవారం దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శివరామకృష్ణ కు న్యాయం చేయాలి దళితులపై దాడులు ఆపాలి సీఐను వెంటనే సస్పెండ్ చేయాలి రాజ్యాంగాన్ని పరిరక్షించాలి దళితులపై వివక్షణం ఖండిస్తున్నామంటూ నినాదాలు చేస్తూ తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీగా పెల్లి తహసిల్దార్ మారుతి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రాన్ని స్వీకరించిన తహసిల్దార్ అధికారులు ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో గత సోమవారం రాత్రి మాతృశ్రీ హాస్పిటల్ నందు వైద్యం వికటించి ఒక గర్భిణీ మహిళ మృతి చెందిన సమయంలో మాతృ శ్రీ హాస్పిటల్ వైద్యులు ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆసుపత్రికి తరలించగా అక్కడికి వెళ్లిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ మీద హిందూపురం వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు బూట్ల కాళ్లతో దాడి చేయడం బ్రోకర్ వా అంటూ అసభ్య పదజాలంతో తిట్టారని తెలిపారు.సీఐ ను వెంటనే సస్పెండ్ చేసి నిష్పత్త పాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న పోలీసు అధికారులు చట్టాన్ని అతిక్రమిస్తూ వ్యవహరిస్తే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని నాయకులు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. శివరామకృష్ణ పై జరిగిన ఘటనకు సంబంధించి పూర్తిస్థాయి విచారణ నిర్వహించి ఆరోపణలు నిజమైతే తేలితే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దళితులపై అన్యాయం జరిగితే మౌనంగా ఉండబోమని రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని వాటిని కాల రాస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.భారీ సంఖ్యలో దళిత బహుజన సంఘాల ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమములో దళిత దండోరా బహుజన సంఘాల ఐక్య వేదిక నాయకులు కిష్టప్ప,సూర్యనారాయణ, పెద్దన్న,హనుమయ్య,నరసింహమూర్తి,కంబాలప్ప,చాలాకూరు హనుమంతు, గంగారాం, నాగరాజు, సజ్జరాయప్ప, ఆంజనేయులు,రంగేపల్లికదిరప్ప,పెయింటర్ రామాంజినేయులు, వరలక్ష్మి, వెంకటేష్, రామాంజి, రామకృష్ణ, మంచేపల్లి మల్లికార్జున, చల్లాపల్లి ఈశ్వర్, రంగేపల్లి నాగరాజు, రామాంజినేయులు, నరసింహులు, సంతోష్ లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైల్యాండ్ టెక్నాలజీతో... శాస్త్రీయ పద్ధతిలో పంట సాగు.

మల్లాపల్లి పొలాల్లో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తల పర్యటన.

ఎల్ నినో ప్రభావం పై రైతులకు శిక్షణ కార్యక్రమం.

పాల్గొన్న శాస్త్రవేత్తలు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస చారి, అనిత లతోపాటు మండల ఏవో శంకర నాయక్.







**గోరంట్ల ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం.** వ్యవసాయ పరిశోధన స్థానం కదిరి సిబ్బంది ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ బి వి భాస్కర్ రెడ్డి, ఎం శ్రీనివాస చారి, డి అనిత, గోరంట్ల వ్యవసాయ అధికారి.శంకర్ నాయక్ , మల్లపల్లి రైతు సేవ కేంద్రంలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలు డ్రైలాండ్ టెక్నాలజీలు వర్షాభావ పరిస్థితులలో పంటల సాగు నిర్వాహణ పద్ధతులను రైతులకు వివరించారు. కొత్తపల్లి మరియు గుమ్మయ్యగారిపల్లి రైతుల పొలాల్లో వేరుశనగ మరియు కంది పంటలను పరిశీలించి అందులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సూచనలు మరియు సలహాలు అందజేశారు. బెట్ట పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుంది కాబట్టి వాటి నివారణ పై శ్రద్ధ వహించాలి అని సూచించారు. కొత్తపల్లి లో ఫక్రుద్దీన్ గారి పొలంలో వేరుశనగ ప్రస్తుతం 40 రోజుల పంట రసం పీల్చే పురుగుల ఉదృత్తి ఎక్కువగా గమనించడం జరిగినది నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8 స్లీపింగ్ 60 మిల్లీ మందును 200 లీటర్లు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. వేరుశనగలో సెనగ పచ్చ పురుగు ఉధృతి గమనించగా నివారణకు ఇండాక్సా కార్బ్ 200 మిల్లీలీటర్ లేదా ఫ్లూ బెండమైడ్ 40 మిల్లి మందును 200 లీ. నీటికి కలిపి ఎకరాకి పిచికారి చేసుకోవాలి. మల్లపల్లి లో పి ఎం డి ఎస్ పద్ధతిలో వేసిన రైతు పొలాలను శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, మండలం లోని ఆర్ ఎస్ కె స్టాఫ్ తో పి ఎం డి ఎస్ పంటను వీక్షించారు. ఆగస్ట్, సెప్టెంబర్ లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం అవసరం. దీనికి అనుసరించాల్సిన ముఖ్యమైన చర్యలు ఇవి. తక్కువ వ్యవధిలో పండే మరియు బెట్టను తట్టుకొని పంట రకాలను ఎంపిక చేసుకోవాలి ఉదాహరణకు కొర్రలో గరుడా రకము 60 రోజుల్లో కోతకు వస్తుంది మరియు బెట్టను తట్టుకుంటుంది. తక్కువ వర్ష భావ పరిస్థితుల్లో వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పంటలుగా సజ్జా, కొర్ర ఉలవలు, పెసర వంటి పంటలను సాగు చేసుకోవచ్చు. ప్రస్తుతం వేరుశనగ పంటకు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో పంటపై కరువు ప్రభావాన్ని తగ్గించి మొక్కల ఎదుగుదల మరియు దిగుబడిని మెరుగుపరచడానికి ఆకులపై ఒక శాతం కే ఎన్ ఓ 3 లేదా19-19-19 నీటిలో కరిగే ఎరువు 10 గ్రాములు ఒక లీటర్ నీటికి పోషక ద్రావణాలలో ఏదైనా ఒకదానిని పిచికారి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమానికి డీఎస్కే లు నర్సింపల్లి, మల్లపల్లి గోరంట్ల, వడిగేపల్లి స్టాఫ్ మరియు ఏ ఈ ఓ లలిత మరియు ఏపీ సీఎం ఎఫ్ స్టాఫ్ , అందరు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో భాగంగా హిందూపురం డివిజన్లోని గోరంట్ల మండలంలోని హైరిస్క్ మల్లపల్లి బి ఎస్ కే రైతు పొలాల్లోకి సందర్శించారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు ప్రధానమంత్రి చిత్రపటాలు పంపిణీ



**మడకశిర ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం.** భారతీయ జనతా పార్టీ తరఫున ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటాలను ప్రభుత్వ మంగళవారం పట్టణంలోని కార్యాలయాలు రెవెన్యూ డివిజన్ కార్యాలయం, పోలీస్ సర్కిల్ కార్యాలయం , ఎంపీడీవో కార్యాలయం మున్సిపల్ కార్యాలయాల్లో వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్ మడకశిర ఇన్చార్జ్ బిఎల్ఎ జి బి సుధాకర్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేఎన్ పురుషోత్తం, . జిల్లా ఓబీసీ మోర్చా సెక్రెటరీ సూర్య ప్రకాష్ , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కెవిఆర్ గుప్తా . జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ధనుంజయ. గుడిబండ మండల అధ్యక్షుడు ఉమేష్, గుడిబండ మండలం కిషన్ మోర్చా అధ్యక్షుడు భోజే గౌడ్ , పట్టణ బిజెపి నాయకులు పట్టణ కార్యదర్శి హరి ప్రసాద్ , సీనియర్ నాయకులు జగదీష్ , అరవింద్ , అనంత్ , మంజునాథ్ , రమేష్ , సుబ్రహ్మణ్యం , సుబ్బరాయప్ప , తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..



**మడకశిర ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం** ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా టిడిపి మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, జిల్లా కమిటీ నాయకులు నాగేంద్ర, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ రవి,మాజీ కౌన్సిలర్లు ఉమాశంకర్, ,పుల్లయ్య చౌదరి, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, జిల్లా కమిటీ నాయకులు నాగేంద్ర,పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ రవి, నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని 16వ వార్డు 191 బూత్ నంబర్ నాగన్న కుంట లో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ల ఆదేశాల మేరకు టిడిపి నాయకులు,కార్యకర్తలు మహిళల తో పాటు కలిసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం కూటమి ప్రభుత్వం విజయవంతం అయిందని కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, శ్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, ముఖ్యమంత్రి సహాయ నిధి తదితర పథకాలు పేదలకు వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఉమా శంకర్, ,పుల్లయ్య చౌదరి,డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఈశ్వర్,శ్రీరాములు, లక్ష్మణ్,భీమరాజు, గురుమూర్తి, అమానుల్లా, సిద్ధిక్, మారుతి, రామకృష్ణ, తిమ్మరాజు,ఆటో బాబు, తనోజ్,డీలర్లు బొమ్మయ్య చంద్ర,రవి, సోము,బూత్ ఇంచార్జీ బుల్లెట్ శంకర్, అనిత, ఇంద్రమ్మ, చాంద్బి, మాబుదా, గంగమ్మ,నాగరత్నమ్మ, గీత, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## యాడికి మండల క్రిస్టియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా బత్తల ప్రసాద్ ఎన్నిక



**యాడికి ఆగష్టు 04 సీమ వార్త సాయంకాలం** యాడికి మండల క్రిస్టియన్ అసోసియేషన్ (వీజూా) 17వ కమిటీ ఆధ్వర్యంలో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో జరిగిన సమావేశంలో బత్తల ప్రసాద్ ను యాడికి మండల క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఆయన సతీమణి ఏమిమాను ఎన్నుకున్నారు. అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్‌గా జాన్ సుధాకర్ అనిల్ జాషువాలి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది పాస్టర్లు పాల్గొని నూతన కమిటీని అభినందించారు.ఎన్నికఅనంతరం నూతన కమిటీ సభ్యులు ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులకు, నిరాశ్రయులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేసి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా బత్తల ప్రసాద్ మాట్లాడుతూ, యాడికి మండల క్రిస్టియన్ అసోసియేషన్ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతన కమిటీకి అందరూ కలిసి అభినందనలు తెలిపారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపి నాయకుడి కూతురు జన్మదిన వేడుకలు



**మడకశిర ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం** వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి కూతురు రుతిక రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వైఎస్ఆర్సిపి నాయకులు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసి గోవర్ధన్ రెడ్డి , రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి , పంచాయతీరాజ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జయరాం యాదవ్, టౌన్ కన్వీనర్ ఓం కుమార్, పంచాయతీరాజ్ మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి, టౌన్ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరి, టౌన్ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణారెడ్డి, పట్టణ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, పంచాయతీ వైబిహల్లి పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి , పంచాయతీ యువజన విభాగం అధ్యక్షులు అరుణ్ కుమార్ రెడ్డి, రైతు సంఘం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,బి ఎల్ ఏ శ్రీనివాసరెడ్డి, గోవన్న ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తల్లిపాల వారోత్సవాల భాగంగా ర్యాలీ



**సోమందేపల్లి ఆగష్టు 4 సీమ వార్త సాయంకాలం** ఈ నెల (ఆగష్టు ) 1 నుండి 7 వ తేదీ వరకు జరుగుతున్న తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వ వైద్యశాల లో వైద్యాధికారి ఓంకార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 6 నెలల వరకు తల్లిపాలే తాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తల్లి పాలు బిడ్డకు శ్రీరామ రక్ష ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా,పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమం లో పీహెచ్ ఎన్ పార్వతమ్మ, పర్యవేక్షకులు రవీంద్ర, శ్యామలమ్మ, ఎమ్ పి ఎహ్ఏ లు చంద్రశేఖర్, పరుశురాం,సీఎహ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## తాడిపత్రి కుర్రాడి ఘనత - ఫిడే రాపిడ్‌లో 1506 రేటింగ్

13 ఏళ్ల వద్ది శ్రీనాథ్ కు అంతర్జాతీయ గుర్తింపు

ప్రపంచ ఫిడే జాబితాలో వద్ది శ్రీనాథ్



**తాడిపత్రి, ఆగస్టు 4 సీమ వార్త సాయంత్రం:** తాడిపత్రి పట్టణంలోని శ్రీ వాసవి విద్యానికేత్ ఐఐటీ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న 13 సంవత్సరాల క్రీడాకారుడు వద్ది శ్రీనాథ్ అంతర్జాతీయ స్థాయిలో రాణించాడు. స్విట్జర్లాండ్ లోని ప్రపంచ చదరంగ సమాఖ్య - ఫిడే మంగళవారం విడుదల చేసిన అంతర్జాతీయ రాపిడ్ రేటింగ్ జాబితాలో శ్రీనాథ్ 1506 రేటింగ్ తో చోటు దక్కించుకున్నాడు. ఇది అతని ప్రథమ ఫిడే టోర్నమెంట్ కావడం విశేషం. చిన్న వయసులోనే ప్రపంచ జాబితాలో స్థానం పొందిన శ్రీనాథ్ విజయంపై శిక్షకుడు సముద్రాల సురేంద్రనాథ్ , తల్లి వద్ది శైలజ, తండ్రి పార్థసారథి ఆనందం వ్యక్తం చేశారు. శ్రీనాథ్ కృషి, పట్టుదలకు ఇది నిదర్శనమని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొని దేశానికి, రాష్ట్రానికి పేరు తెస్తాడని శిక్షకుడు ఆకాంక్షించారు. శ్రీనాథ్ ఈ ఘనత సాధించడంతో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తాడిపత్రి నుంచి అంతర్జాతీయ స్థాయికి చేరుకున్న తొలి చెస్ క్రీడాకారుల్లో శ్రీనాథ్ ఒకడిగా నిలిచాడు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881